తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
శుక్రవారం 01 మే 2026 | పేజీలు : 8

# ఇది అజ్ఞానమా? లేక అవినీతి అహంకారమా?




- చింతకాని మండలంలో బెల్ట్ షాపులే లేవంటున్న ఎక్సైజ్ అధికారులు
- కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్‌పై ప్రజల ఆశలు
- ఫిర్యాదులను పట్టించుకోని అధికారులపై చర్యలు ఉంటాయా?
- కిరాణా షాపుల ముసుగులో మద్యం అమ్మకాలు - ఎక్కడుంది నియంత్రణ?
- ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు- దాడుల్లో మాత్రం 'శూన్యం'!
- అక్రమ మద్యం విక్రయాలు విస్తృతి- ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యంపై విమర్శలు

**చింతకాని ,ఏప్రిల్ 30(జనంసాక్షి)**
చింతకాని మండలంలో 26 గ్రామాల్లో బెల్ట్ షాపులే లేవని ఎక్సైజ్ అధికారులు ప్రకటించడం ప్రజల బుద్ధిని అవమానపరచడమే. గ్రామం గ్రామంలో బహిరంగంగా నడుస్తున్న అక్రమ మద్యం దందా కనిపించక పోవడం అంటే ? ఇది కళ్లకు గంతలు కట్టుకోవడమా? లేక ముడుపుల మత్తులో నిజాలను దాచిపెట్టడమా? "చూపిస్తాం సార్" అంటున్న ప్రజలు "లేవు" అంటున్న అధికారులు! ఒక్కసారి మామూలు మనిషిలా వెళ్లి అడగండి? చిన్న పిల్లాడిని అడిగినా మద్యం దొరికే చోటు చూపిస్తాడు. కానీ ఎక్సైజ్ అధికారులకు మాత్రం కనిపించడంలేదు! ఎందుకు? ఎక్కడ ఆపేస్తున్నారు మీ కళ్ళు? ఎవరి చేతుల్లో బంధించబడ్డాయి మీ నిజాయితీ?

**పది రోజులుగా వరుస కథనాలు:**
జనం సాక్షి గళం ? అధికారులకు వినిపించడంలేదా? లేక వినాలనుకోవడంలేదా? పది రోజులుగా వరుస కథనాలు వస్తున్నాయి? ఆధారాలతో ఫిర్యాదులు వెళ్లాయి? అధికార పార్టీ నాయకులే మీ ముందుకు వచ్చారు? అయినా స్పందన సున్నా! ఇది నిర్లక్ష్యం కాదు ? ఇది స్పష్టమైన సహకారం అని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**మద్యం ముంపులో మండలం:**
మద్యం ముంపులో మండలం ? కుటుంబాల కేకలు వినిపించవా? చింతకాని మండలంలో మద్యం ఏరులై పారుతోంది. యువత భవిష్యత్తు నాశనం అవుతోంది. కుటుంబాలు చీలిపోతున్నాయి. తల్లిదండ్రుల కంటతడి ఎండిపోవడం లేదు. కానీ ఎక్సైజ్ అధికారులు మాత్రం "ఏమీ లేదు" అంటున్నారు.

**ఇదేనా మీ బాధ్యత?:**
పోస్టింగ్ కోసం లక్షలు? వసూళ్ల కోసం పదులు? మండలానికి రావడానికి లక్షలు వెచ్చించి, ఇప్పుడు అక్రమ వ్యాపారుల దగ్గర రోజూ వసూళ్లు మిగతా 2లో

## నందిని సిధారెడ్డి,ఏనుగు నరసింహా రెడ్డి లకు అభినందన సత్కారం

**ఆలేరు టౌన్ ఏప్రిల్ 30 జనంసాక్షి**
కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డాక్టర్ నందిని సిధారెడ్డి కి,ఐఏఎస్ హోదా పొందిన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి కి యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆలేరు లోని వి.ఆర్.జూనియర్ కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా రచయితల సంఘం, దాని అనుబంధ సాహిత్య సంస్థల ప్రతి నిధులు సిధారెడ్డి,నరసింహా రెడ్డి లను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగ్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ ఏ ఫలితం ఆశించకుండా కవి తన లక్ష్యం వైపు ప్రయాణం సాగించినపుడు ఇలాంటి ప్రో త్సాహకాలు మరింత బాధ్యతను పెంచు తాయి అన్నారు.సమాజంలో కవి బాధ్యత అందుకున్నా ఎక్కువ అంటూ ఎప్పట ికప్పుడు లోక పరిశీలన చేస్తూ తన అభిప్రాయాన్ని కవిత్వంగా ప్రకటించాలని అన్నారు. ఏనుగు నరసింహా రెడ్డి ప్రసం గిస్తూ తాను మొదట ఇష్టంగా చదువుకున్న చదువు నన్ను ఇంతవాన్నిగా చేసిందని, అందులో తెలుగు భాషా సాహిత్యాలు కవిగా ,అధికారిగా నిలబెట్టాయని అన్నారు.కవిగానే చివరి వరకు కొ సాగాలన్నది తన అభిమతమని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామోజు హరగోపాల్, అమ్మాయాది సత్యనారాయణ,డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, బండిరాజుల శంకర్, అయ్యప్ప,బండారు జయశ్రీ,ఎస్. ఎన్.చారి,అభినయ శ్రీనివాస్,దేవినేని అరవిందరాయుడు,తౌర్ర ఉప్పలయ్య, పోరెడ్డి రాజేశ్వరి, గుమిడెల్లి వెంకన్న, బయ్యని రాజు,మర్రి జయశ్రీ,రామ్ ప్రసాద్,మోత్కూరు సుజాత,బైరపాక స్వామి,బాలరాజు,శ్రీరామకృష్ణ విద్యాలయం ఆచార్య బృందం,జనగాం సాహితీ మిత్రులు తదితరులు పాల్గొన్నారు .జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.



## గాదరి హాసినికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ఘనసన్మానం

### ఎస్ఎస్‌సి ఫలితాల లో గౌలిదొడ్డి గురుకులం లో ద్వితీయ ర్యాంక్






**తిరుమలాయపాలెం ఏప్రిల్ 30 (జనంసాక్షి)**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామానికి చెందిన గాదరి వెంకన్న, సుమలతల ద్వితీయ పుత్రిక గాదరి హాసిని ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఘనంగా సన్మానించినారు. గాదరి హాసిని హైదరాబాద్(రంగారెడ్డి ) గౌలిదొడ్డి గురుకుల పాఠశాల పదవ తరగతి చదివి బుధవారం వెలువడిన పరీక్షా ఫలితాలలో 600/581 మార్కులు సాధించి గౌలిదొడ్డి గురుకుల పాఠశాల యందు ద్వితీయ స్థానం పొందినది. ఈ సందర్భంగా గురువారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేసినారు. కార్యక్రమంలో భాగంగా గురుకుల పాఠశాల ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన వారిని సన్మానించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన గాదరి హాసిని కి మంత్రి పూల బొకే అందించి శాలువా కప్పి, గౌరవ సత్కార మెడల్ వేసి ఘనంగా సన్మానించినారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దంపతులు (ఆటో డ్రైవర్) కూతురు గాదరి హాసిని గురుకులంలో ద్వితీయ స్థానం సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు ఎంతో గొప్ప ఫలితాలు సాధిస్తున్నాయని ఇలాంటివారు మంచి ప్రతిభ చూపించటం ప్రభుత్వానికే వన్నెతెచ్చే విధంగా ఇంకా గొప్ప చదువులు చదివి వారు అనుకున్నా లక్ష్యాన్ని చేరుకుని ఉన్నత అధికారులుగా కొలువులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ విద్యార్థినిని లక్ష్యం ఏమిటని అడుగగా సివిల్స్ సాధించడమే తన ఏకైక కోరికని హాసిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాలల( టీజీఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఐ ఎస్ ) కార్యదర్శి విజయేంద్ర బోయి(ఐఏఎస్) ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్సీ డి విభాగం సబ్య సాచి ఘోష్ (ఐఏఎస్ ) ప్రిన్సిపాల్ కల్పన, హాసిని అన్న చింతమల్ల వంశీ, గురుకుల పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది అజ్ఞానమా? లేక అవినీతి అహంకారమా?

చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మీరు కాపాడాల్సిన చట్టాన్ని మీరు అమ్ముకుంటే ? అక్రమ వ్యాపారులు ఎందుకు భయపడాలి?

**బహిరంగంగా బెల్ట్ షాపులు,కిరాణా షాపు ముసుగులో మద్యం అమ్మకం**

బహిరంగంగా బెల్ట్ షాపులు ? మూసుకుపోయిన అధికారుల కళ్ళు మూడు క్వార్టర్‌లు, ఆరు బీర్లు పేరుతో నడుస్తున్న ఈ దందా ఎవరికీ దాచిన విషయం కాదు. మండలం లో ప్రతి గ్రామంలో 2 లేక 3 బెల్ట్ షాపులు కిరాణా షాపు ముసుగులో గుంపులుగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. కానీ మీ దాడుల్లో మాత్రం "ఏమీ కనిపించలేదు" అంటారా? అది నిజమైతే ? మీ దాడులే నకిలీ!

**ప్రజల సహనం అంచుకు చేరింది:**

ఇప్పటికే ఫిర్యాదులు, ఆధారాలు ఇచ్చినా ఫలితం లేకపోవడంతో ప్రజలు ఇక మౌనం వీడుతున్నారు. త్వరలోనే హైదరాబాద్‌కు వెళ్లి ఎక్సైజ్ కమిషనర్, డైరెక్టర్ ముందుకు అన్ని సాక్ష్యాలు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు.

**జిల్లా కలెక్టర్ స్పందించకపోతే.. ప్రజల తీర్పే చివరి తీర్పు!**

మండలంలో అక్రమ మద్యం విక్రయాలు, గరిష్ట చిల్లర ధర కంటే అధిక ధరలకు అమ్మకాలపై ప్రజల్లో ఆగ్రహం రోజు రోజుకూ పెరుగుతోంది. ఇటీవల బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ఈ సమస్యలపై స్పందించి కఠిన చర్యలు తీసుకుంటారా? లేక అవినీతి అధికారుల గూటిలో నిజాలు మరుగున పడతాయా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మండలంలో అక్రమ మద్యం విక్రయాలు విస్తరిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, తగిన చర్యలు కనిపించకపోవడం ప్రజల్లో నిరాశను కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్పందనపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. అక్రమాలను అరికట్టి, అధిక ధరలపై నియంత్రణ సాధిస్తారా? లేదా పరిస్థితి యథాతథంగా కొనసాగుతుందా? అన్న దానిపై ప్రజలు గమనిస్తున్నారు.

**కానీ ఎక్కువ కాలం కాదు:**

ఖబర్దార్? అక్రమ మద్యం వ్యాపారులారా! మీరు నడుపుతున్న ప్రతి బెల్ట్ షాప్‌పై ప్రజల కళ్లున్నాయి! జాగ్రత్త? అవినీతి అధికారులారా! మీ ముడుపుల మత్తు ఎక్కువ రోజులు నిలవదు అని ప్రజలు హెచ్చరిస్తున్నారు

## వెంకట్ రెడ్డి సేవలు అభినందనీయం

### పర్సన్ ఇన్చార్జి రామచంద్రయ్య

**జనంసాక్షి,మిర్యాలగూడ**

సహకార శాఖలో చిరుద్యోగి గా తమ ఉద్యోగ ప్రస్తానాన్ని ప్రారంభించి మూడున్నర దశాబ్దాలుగా వివిధ హోదాల్లో రైతులకు సేవలు అందించిన తాళ్ల వెంకటరెడ్డి సేవలు అభినందనీయమని సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్, పాక్స్ పర్సన్ ఇంచార్జ్ ఎస్.రామచంద్రయ్య అన్నారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు పాక్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా పనిచేసి గురువారం ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కొరకు సహకార శాఖ ద్వారా ప్రభుత్వ అందిస్తున్న పలు సేవలను రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చి వారికి మెరుగైన సేవలందించిన ఆయన సేవా నిరతిని కొనియాడారు. అనంతరం ఆయనను పలువురు అధికారులు, సిబ్బంది రైతులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెడుదూరి వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ శాగం ఆదిరెడ్డి, సీసీ బ్యాంకు మేనేజర్లు కందుకూరి అలివేలు, సంధ్యారాణి, స్వేచ్ఛ భారతి, ఏపీఎం సూర్య నాయక్, లావూరి హరియా నాయక్, సూపర్వైజర్లు సిబ్బంది తదితరులున్నారు.

## సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి వేగం

### విద్య, వైద్యం రంగాలపై దృష్టి.. పారదర్శక వినియోగం తప్పనిసరి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

**భువనగిరి, ఏప్రిల్ 30 (జనంసాక్షి)**

జిల్లాలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు.

గురువారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, పరిశ్రమల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అభివృద్ధి పనులకు అవసరమైన వనరులను విస్తృతంగా వినియోగించుకునేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్య, వైద్యం వంటి ముఖ్య రంగాల్లో ఊఖీ నిధుల వినియోగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలతో ఊఖీ నిధులను అనుసంధానం చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ప్రతి శాఖ తమ అవసరాలను గుర్తించి స్పష్టమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, స్థానిక పరిశ్రమలు, సంస్థలతో సమన్వయం పెంచి నిధులను సమీకరించుకోవాలని తెలిపారు.ఊఖీ నిధుల వినియోగంలో పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణ తప్పనిసరి అని స్పష్టం చేసిన కలెక్టర్, ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులను వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్, పరిశ్రమల ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





## మల్లపురాజుపల్లి గ్రామంలో బెల్టు షాపులు, నాటుసారాయి నిర్మూలన తీర్మానం

### సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం

**నాంపల్లి ,ఏప్రిల్ 30(జనంసాక్షి)**

నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి గ్రామంలో పంచాయతీ ఆవరణలో సాధారణ గ్రామసభ సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించి గ్రామంలోని బెల్టు షాపులు ,నాటుసారాయి దుకాణాలు నిర్మూలన చేయాలనీ అందరి సమక్షంలో తీర్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం మాట్లాడుతూ మద్యం విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో లభిస్తుండడంతో స్థానిక యువకు లు మద్యానికి బానిసలవుతున్నట్లు తెలిపారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా మద్యం ,నాటుసారాయి అమ్మితే 25 వేల రూపాయలు ఫైన్ , చట్టభద్ధంగా చర్యలు,అదేవిదంగా మద్యం అమ్ముతున్నారు వారీని పట్టించినందుకు గాను వారికి 5 వేల రూపాయలు బహుమతిని ప్రకటించారు.సోమవారం నుండి గ్రామంలో పూర్తిగా బెల్టు షాపులు , నాటుసారాయి నిర్మూలన చేసి గ్రామ అభివృద్ధికి సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్ట్ షాపుల నిర్వ హాకులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గజ్జల యాదగిరిరెడ్డి,వార్డు మెంబెర్స్ గొడ్డటి ఈదమ్మ, గొడ్డటి ముత్యాలి,చెన్నోజు గోవిందమ్మ, కనకటి శేఖర్,పల్లెటి వినోద్,సెక్రటరీ శంకర్ గ్రామ సంబంధిత అధికారులు,గ్రామ సిబ్బంది,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పెళ్లి కానుకగా సర్పంచ్ సీలువేరు లక్ష్మయ్య సహాయం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 30 (జనం సాక్షి):**

మండలంలోని మెహర్ నగర్ గ్రామ సర్పంచ్ సీలువేరు లక్ష్మయ్య ఆడపిల్ల పెళ్లి కానుకగా తన సొంత నిధులతో తోటకూర లక్ష్మమ్మ నరసింహ్మల కుమార్తె అఖిల వివాహ శుభ సందర్భంగా సహాయం అందించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి పెళ్లికూతురికి పట్టు చీరతో పాటు రూ.5,000 నగదును బహుకరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.





## విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### ఉమ్మడి పి.ఏ.పల్లి మండలంలోని వన నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి.ఆర్.డి.ఓ పి.డి శేఖర్ రెడ్డి

**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 30(జనంసాక్షి)**

పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని అంగడిపేట గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నల్గొండ జిల్లా డి.ఆర్.డి.ఓ పిడి శేఖర్ రెడ్డి గురువారం నాడు అంగడిపేట గ్రామపంచాయతీ,మహిళా స్త్రీశక్తిభవనం,స్వచ్ఛభారత్ ఐహెచ్ఎల్ సులబ్ కాంప్లెక్స్ మరియు వన నర్సరీలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆయన అన్నారు. రోడ్ల వెంబడి చెట్లను నాటాలని, విధులలో అలసత్వం వహిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీవో చంద్రమౌళి,ఈసి రమావత్ రాజు నాయక్, ఎంపీవో శేఖర్ రెడ్డి,అంగడిపేట సర్పంచ్ రమావత్ చిరంజీవి,పి.ఏ.పల్లి మండలం పంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు

**వలిగొండ, ఏప్రిల్ 30 (జనంసాక్షి)**



మండలంలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో దశావతారములలో మొదటి అవతారమైన శ్రీ నృసింహవతారం వైశాఖ, శుద్ధ, చతుర్దశి, స్వాతి నక్షత్రములో సంధ్యాసమయంలో ఆవిర్భవించారు. దానిని పురస్కరించుకొని దేవస్థానం గురువార శ్రీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు భాగంగా ఉదయం 8:30 నిమిషాలకి శ్రీ స్వామి వారికి 108 కలశాలతో అభిషేకం, ఉ.10.00గం.లకు శ్రీ స్వామి వారి కళ్యాణమహోత్సవం, ఉ.11.30 ని.లకు శ్రీస్వామి వారికి లక్ష పుష్పార్చన జరిపించారు. అనంతరం భక్తులందరికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కార్యనిర్వాదికారి సల్వాది మోహన్ బాబు, వెంకటాపురం గ్రామ సర్పంచ్ కలమ్మ యాదయ్య, వార్డ్ నెంబర్ మహేష్, వెంకటాపురం సెక్రటరీ ,భక్తులు ,అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలపాలెం మండల అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫామ్‌ల పంపిణీ

**చింతలపాలెం(జనంసాక్షి)**

30-04-2024 తేదీన కోదాడ ప్రాజెక్ట్ కార్యాలయంలో సీడీపీవో పారిజాత ఆధ్వర్యంలో చింతలపాలెం మండలం లోని అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు యూనిఫామ్‌లను అధికారికంగా పంపి ణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు,సెక్టార్ సూపర్వైజ ర్లు సరిత,వాణి పాల్గొన్నారు.పిల్లల శ్రేయస్సు మరియు విద్యా ప్రోత్సాహం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడి నట్లు అధికారులు తెలిపారు.



# ఘనంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నృసింహ జయంతి ఉత్సవాలు






**యాదగిరిగుట్ట , ఏప్రిల్ 30 ( జనంసాక్షి )**
యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నృసింహ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చివరి రోజు జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం లక్ష్మీ నరసింహ స్వామి అలంకార సేవ,యాగశాలలో ద్వార తోరణ పూజ, మూర్తి కుంభారాధన, చతుఃస్థానార్చన, లక్ష్మీ నృసింహ సుదర్శన, గరుడ, మూల మంత్ర హోమాలు, ద్వార తోరణ మాషబలి. అనంతరం మహాపూర్ణాహుతి నిర్వహించారు. అలాగే లక్ష్మీ నరసింహుడికి ఏకోత్తర సహస్ర కలశాభిషేకం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఆలయ అర్చకులు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండుగగా నృసింహ జయంతి వేడుకలు నిర్వహించారు. సాయంత్రం వేదస్వస్తి, నృసింహ ఆవిర్భావం,ఋత్విక్ సన్మానం, మహా నివేదన, తీర్థ ప్రసాద గోష్ఠి తో ఉత్సవ పరిసమాప్తి పలికారు ఆలయ అర్చకులు.



## యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 30 (జనంసాక్షి)**
యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకున్నారు తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుముదిని. ఆమెకు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు ఆలయ అర్చకులు. దర్శనానంతరము వేదమండపంలో వేదాశీర్వచన చేశారు వేదపండితులు. తదనంతరం వారికి స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు ఆలయ ఈఓ భవాని శంకర్.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**నేరేడుచర్ల( జనంసాక్షి)**
లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరం లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ అధ్యక్షతన, లయన్ దొండపాటి అప్పిరెడ్డి ఆర్థిక సహకారంతో, యశోద హాస్పిటల్ మలక్‌పేట్ వైద్య బృందం సౌజన్యంతో ఈ మెగా వైద్య శిబిరంలో గుండె, మూత్రపిండాలు,ఎముకల వ్యాధులు, డయాబెటిస్, స్త్రీల ఆరోగ్యానికి సంబంధించిన నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. సుమారు 300 మందికి ఈసీజీ, 2డి ఈకో, కొలెస్ట్రాల్, క్యాల్షియం తదితర పరీక్షలు సుమారు రూ.4000 విలువైన వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్య, వైద్య మరియు సామాజిక సేవా కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా రావులపల్లి ప్రసాద్ కుమారుని పుట్టినరోజు సందర్భంగా వచ్చిన పేషెంట్ లందరికీ పెరుగు అన్నంను అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్‌లు బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి,ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాంరెడ్డి, కోశాధికారి



సరికొప్పుల నాగేశ్వరరావు,లయన్స్ క్లబ్ సభ్యులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, రూప బాలు, బాల వెంకటేశ్వర్లు, షావయ్య, గంధం, గుండా సత్యనారాయణ, తక్కెళ్ళపల్లి నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లాయిపల్లిలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన కాసుల సుమలత వెంకటేశం దంపతులు తమ కొత్త ఇందిరమ్మ ఇంటిలో గృహప్రవేశం నిర్వహించగా గ్రామ సర్పంచ్ పెరుమండ్ల మహాలక్ష్మి దానయ్య పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతోందన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బంధారపు లక్ష్మణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గోడి సి నాగభూషణం గౌడ్, వార్డ్ సభ్యులు బి. రెడ్డి సందీప్ రెడ్డి, కొమ్మన బాలస్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు బండి అరుణ, ఉపాధ్యక్షుడు లింగాల మల్లేష్, మెట్టు రామ్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**తుర్కపల్లి ,ఏప్రిల్ 30 (జనంసాక్షి)**
తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు రెండవ రోజు గురువారము వైభవంగా కొనసాగాయి.ఈ సందర్భంగా దిగువ సన్నిధిలో గణపతి హోమం, లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ హోమం, నారసింహ హోమం, ధన్వంతరి సహిత మహా సుదర్శన హోమం, మహా పూర్ణాహుతి వంటి పుణ్యకార్యాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ముఖ్యంగా సుదర్శన హోమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి దంపతులు, గ్రామ సర్పంచ్ మాధవి కరుణాకర్ గౌడ్, ఉపసర్పంచ్ ఉదయ్ రెడ్డి, వార్డ్ సభ్యులు, భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు
## ఘనంగా సుదర్శన నారసింహ ఇష్టి యాగం

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.రెండవ రోజు యాగశాలలో ద్వార, తోరణ, ధ్వజ కుంభ ఆరాధనలు, మూల మంత్ర హోమములు నిర్వహించారు. మేళ తాళాల మధ్య బలిహరణ నిర్వహించి నిత్య పూర్ణాహుతి జరిపారు. గురువారం శ్రీనరసింహ స్వామి జయంతి స్వాతి నక్షత్రం కూడా కలిసి రావడంతో శ్రీసుదర్శన నరసింహ ఇష్టి యాగం నిర్వహించారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా నేడు బ్రహ్మోత్సవ కళ్యాణం నిర్వహించనున్నట్లు వేణుగోపాలచార్యులు, కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.




## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో
# విద్యా వారోత్సవాలు నిర్వహించాలి

**కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో విద్యాశాఖ సెక్రటరీ శ్రీమతి యోగితా రాణా**

**యాదాద్రి, కరస్పాండెంట్ ఏప్రిల్ 30 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 11 నుండి 17 వరకు విద్యా వారంలో భాగంగా పాఠశాలల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి విద్యాశాఖ సెక్రటరీ శ్రీమతి యోగితా రాణా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఇందులో భాగంగా మొదటి రోజు విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాల ప్రారంభం, పాఠశాలల్లో చేపట్టబోవు సివిల్ పనుల ప్రారంభం, రెండవ రోజు పదవ తరగతిలో అనుత్తీర్ణత పొందిన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ ప్రారంభం, మూడవ రోజు సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్ల తో జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించి విద్యా శాఖలో చేపడుతున్న కార్యక్రమాల పై అవగాహన కల్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, నాలుగవ రోజు బడిబాట కార్యక్రమం, పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించడం, ఐదవ రోజు గ్రంథాలయ దినోత్సవంగా, ఆరవ రోజు కళలు మరియు సాంస్కృతిక పోటీల నిర్వహణ, ఏడవ రోజు జవహర్ బాల భవన్ రోజు గా నిర్వహించాలని సూచించారు. సమగ్ర శిక్షా పథకం కింద చేపట్టిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అకడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ లను తప్పనిసరిగా చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టరు భాస్కర రావు, జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

## స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో ఉచిత నైపుణ్య శిక్షణ



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అకౌంట్స్ అసిస్టెంట్ ట్యాలీ ప్రైమ్ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్. కిషోర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బీకామ్ ఉత్తీర్ణులైన యువతి, యువకులు ఈ కోర్సుకు అర్హులు. శిక్షణ వ్యవధి రెండు నెలలు ఉండగా, ఎంపికైన అభ్యర్థులకు ఉచిత నివాసం మరియు భోజన సౌకర్యాలు కల్పించబడతాయి. ఆసక్తి గల అభ్యర్థులు తమ అసలు విద్యార్హత సర్టిఫికెట్లతో మే 5, 2026 లోపు సంస్థ కార్యాలయంలో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9133908000, 9133908111, 9133908222, 9948466111 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# సర్కారు పిల్లలు.. చదువుల మల్లెలు..

## పదవ తరగతిలో మంచి ఫలితాలు..

- ప్రైవేటు బడులతో పోటీపడిన మధిర మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు..
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ 80 నుంచి 90 శాతం ఫలితాలు..
- ఏటేటా పెరుగుతున్న విద్యార్థుల సక్సెస్ రేట్
- ఫలితాలపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం

**మధిర, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** సర్కారు బడిలో చదివే పిల్లలు అంటే సహజంగా చిన్నచూపు ఉంటుంది.. ఆశించిన ఫలితాలు సాధించలేరనే అపోహ ఉంటుంది.. కానీ ఆ అనుమానాలను పటాపంచలు చేస్తూ.. విజయమే లక్ష్యంగా సాధన చేసిన మధిర మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 91% ఫలితాలను సాధించి భేష్ అనిపించారు. ఎక్కువ మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించి ఘనతను సాధించడం మరో విశేషం. మండలంలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 91 శాతం ఫలితాలను సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు వ్యక్తం చేశారు. ఇందుకోసం కృషి చేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు.

**మార్కులలోనూ పోటీయే..**

సాధారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్తెసరు మార్కులతో గట్టెక్కే విద్యార్థులు ఎక్కువగా ఉంటారని అపోహకు కూడా ఈసారి విద్యార్థులు తెరదించారు. ఎక్కువ మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ప్రైవేటు పాఠశాలలకు గట్టి పోటీ ఇచ్చారు. మధిర మండల పరిధిలోని మర్లపాడు హై స్కూల్ విద్యార్థిని నారెడ్ల లక్ష్మి తిరుష రెడ్డి అత్యధికంగా 573 /600 మార్కులు సాధించి మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలగా మొదటి స్థానాన్ని సంపాదించుకోగలిగింది. ప్రైవేటు పాఠశాల తరహాలో సదుపాయాలు, సౌకర్యాలు లేకపోయినప్పటికీ ఉన్న వనరులను ఉపయోగించుకొని చక్కగా చదివి మంచి ఫలితాలు సాధించి అందరి అభినందనలను అందుకుంటున్నారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు..






## మాటూర్ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**మధిర, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** మాటూర్ గ్రామంలో గల రైతు వేదికలో వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఒఖీఃా ప్రధాన శాస్త్రవేత రుక్మిణి దేవి మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడి నిచ్చే వంగడలు వైపు మొగు చూపాలిని, యూరియా వాడకం తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి పంట మార్పిడి పద్ధతిని పాటించి అధిక ఆదాయాన్ని పొందాలి మార్కెట్లో గిరాకీ ఉన్న రకాల పండించాలని సేంద్రియ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారం పొందాలని రైతులకు వివరించడం జరిగింది. అలానే వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ చంద్ర మాట్లాడుతూ సాగునీటిని ఆదా చేయండి ఎక్కువ దిగుబడులు అర్జించే విధంగా రైతులు వ్యవసాయం చేయాలి అని కోరారు. ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. అధిక దిగుబడి నిచ్చే పంటల వైపు మొగ్గు చూపాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కిటక శాస్త్రవేత నాగస్వతి మాట్లాడతూ వివిధ పంటలలో సస్య సంరక్షణ చర్యలు గురుంచి చెప్పారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి కె. సాయిదీక్షిత్, వ్యవసాయ విస్తరణ అధికార నికిత మాటూర్ రైతులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ రద్దుపై హైకోర్టు తీర్పు

### ప్రభుత్వానికి చెంపపెట్టు



**పినపాక, ఏప్రిల్ 30(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక సహకార సంఘాలు రద్దు చెల్లదని హైకోర్టు తీర్పు ఇవ్వడం ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని పినపాకకు చెందిన మాజీ ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షుడు ముదునూరి రవి శేఖర్ వర్మ అన్నారు. గురువారం ఆయన పినపాక మండలం జానంపేట లో మాట్లాడారు. పాలకవర్గాలను యథాతథంగా కొనసాగించాలని కోర్టు ఆదేశించడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం సంఘాలను రద్దు చేయాలని ప్రయత్నించిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు, పథకాలు అమలు చేసి నమ్మకం పొందాలని సూచించారు.

## గ్రామ పాలన అధ్యక్షునిగా కొడెం నరసింహమూర్తి

**చంద్రుగొండ, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** చంద్రుగొండ మండల గ్రామ పాలన అధికారుల మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. గ్రామ పాలన మండల అధ్యక్షులుగా కోడెం నరసింహమూర్తి ఉపాధ్యక్షులుగా ఏసం ప్రసాద్ కోశాధికారిగా పిల్లి ప్రమోదులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఆర్ఐ తిరుపతిరావు తదితరులు కమిటీని అభినందించారు.





## దమ్మపేట మండలంలో వ్యక్తి అదృశ్యం



**దమ్మపేట ఏప్రిల్ 30 (జనంసాక్షి):** దమ్మపేట మండలం నాచారం గ్రామానికి చెందిన దేరంగుల నాగరాజు వారం రోజుల క్రితం అదృశ్యం అవటంతో కుటుంబ సభ్యులు దమ్మపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.సంఘటనకు సంబంధించి దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నాచారం గ్రామానికి చెందిన దేరంగుల నాగరాజు రోజువారి కూలి పనులు చేస్తూ కుటుంబ సభ్యులతో జీవనం సాగిస్తున్నాడు.ఈ క్రమంలో ఈనెల 24వ తేదీన కూలి పని నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో సంబంధిత బంధువులు సంబంధిత గ్రామాల్లో ఆచూకీ కోసం గాలించగా ఎటువంటి సమాచారం లభ్యం కాకపోవటంతో భార్య సుజాత ఫిర్యాదు మేరకు దమ్మపేట స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.



## ఆదర్శ గ్రామపంచాయతీగా పిండిప్రోలు ని తీర్చిదిద్దుతా

### పిండిప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ కామల్ల సువార్త

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 30 (జనంసాక్షి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులతో పిండిప్రోలు గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానని గ్రామపంచాయతీ సర్పంచ్ కామల్ల సువార్త అన్నారు. పారిశుధ్య ఈ కార్యక్రమం లో భాగంగా ఉప సర్పంచ్ చామకూరి రాజు పంచాయతీ కార్యదర్శి మాధవి లతో పశువుల సంత లో బస్టాండ్ సెంటర్లోని చికెన్ షాప్ లో వ్యర్థాలపై చికెన్ షాపుల నిర్వాహకులకు పలు సూచనలు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. పంచాయతీ సిబ్బందితో పశువుల సంతలో వ్యర్థాలను తొలగించి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించగా గ్రామంలో చికెన్ వ్యర్థాలను రోడ్ల వెంట వెయ్యొద్దని గ్రామానికి దూరంగా ఉన్న డంపింగ్ యార్డ్ లో మాత్రమే వ్యర్థాలను వేయాలని రోడ్ల వెంట వ్యర్థాలను వేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించద్దని వారికి తెలియజేశారు. పిండిప్రోలు గ్రామ ప్రజలు అందరూ తమ నివాస గృహాలలో ఉపయోగించిన తడి చెత్త పొడి చెత్త సేకరించి గ్రామపంచాయతీ ట్రాక్టర్లలో వేసి తమ నివాస గృహాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. పిండిప్రోలు గ్రామ పంచాయతీ పాలకవర్గంతో కలిసి మండలం తో పాటు జిల్లాలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ చామకూరి రాజు, పంచాయతీ కార్యదర్శి మాధవి, వార్డు సభ్యులు పసలాది ముత్తయ్య, పప్పుల ఉపేందర్, మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, కామల్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ చోరీ నిందితుడు అరెస్టు

**అశ్వరావుపేట ఏప్రిల్ 30,(జనంసాక్షి):** అశ్వరావుపేట భద్రాచలం రోడ్డున గల అరుణ్ వాచ్ షాపు ముందు పార్కు చేసిన హీరో హోండా స్పెండర్ ప్లస్ మోటార్ సైకిల్ ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినారని ఈనెల 19వ తారీఖున ఫిర్యాదు చేయగా అశ్వరావుపేట పోలీసులు కేసు నమోదు చేసినారు. ఈ క్రమంలో అశ్వరావుపేట సిబ్బంది నిన్న సాయంత్రం అశ్వరావుపేటలోని బి సి ఎం రోడ్డులో వాహన తనిఖీ చేపట్టగా సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో వినాయకపురం వైపు నుండి ఒక వ్యక్తి అనుమానాస్పదంగా అట్టి దొంగలించబడిన మోటార్ సైకిల్ పై వస్తుండగా అతనిని పట్టుకొని విచారించగా అతడు నేరం ఒప్పుకున్నాడు. అతని పేరు వివరాలు తవీటికి శీను బాబు, తామరచెరువు గ్రామం, కాట్రేనికోన మండలం, అమలాపురం అని అతడు ములుగు వెంకటాపురం కి వెళుతున్న గ్రామంలో అశ్వారావు పేట బస్టాండ్ వద్ద దిగి అరుణ్ వాచ్ షాపు ముందు పార్కింగ్ చేయబడి ఉన్న బైక్ ని దొంగలించి వెంకటాపురం కి వెళ్లి మళ్లీ నిన్న తన స్వగ్రామమైన తామరచెరువుకు వెళ్తుండగా అశ్వరావుపేటలో పోలీసులు పట్టుకోవడం జరిగింది. నిందితుడ్ని అరెస్టు చేసి దమ్మపేట మెజిస్ట్రేట్ ముందు రిమాండ్ నిమిత్తం తరలించడమైనది



# కేసు కొట్టివేత

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 30 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటనకు సంబంధించి సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేస్తూ కొత్తగూడెం అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కవిత గురువారం కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. 2021 సంవత్సరంలో మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కోట సాయిరాం ఆత్మహత్య చేసుకున్న ఘటనలో అతని అత్తమామలు మోదుగు వెంకటేశ్వర్లు, అలివేలు వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ అప్పట్లో బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ కేసు కొత్తగూడెం కోర్టులో విచారణకు వచ్చి సుదీర్ఘకాలం పాటు వాదోపవాదాలు కొనసాగాయి. విచారణ అనంతరం సరైన, విశ్వసనీయ సాక్ష్యాధారాలు లేవని కోర్టు అభిప్రాయపడటంతో జడ్జి ఈ మేరకు కేసును కొట్టివేశారు. ఈ కేసులో నిందితుల తరపున న్యాయవాదులు ముత్యాల కిషోర్, జగదీష్ వాదనలు వినిపించారు.

# ఈ కేవైసీని తక్షణం రద్దు చేయాలి

## ఉపాధి హామీ పని దినాలు పెంచాలి

- 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 వందల రూపాయలు ఇవ్వాలి
- రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ఇస్తానన్న 12 వేల వెంటనే ఇవ్వాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా



**రాజపేట ఏప్రిల్ 30 (జనంసాక్షి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులను ఇబ్బంది పెడుతు ఉపాధికి దూరం చేస్తున్న ఈ కేవైసీని వెంటనే రద్దుచేసి, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి 12వేల రూపాయలు ఇస్తానన్న హామీని తక్షణం అమలు చేయాలని కోరారు. గురువారం రాజపేట మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించిన అనంతరం " ధర్నా" కార్యక్రమాన్ని నిర్వహించి సూపరిండెంట్ కు డిమాండ్స్ తో కూడిన మెమొరండాన్ని అందించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండే ఉపాధి హామీని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త కొత్త జీవోలు తెచ్చి ముఖ ఆధారిత ఫోటోలతో కూలీలను కష్టాలపాలు చేస్తుందని విమర్శించారు. మరోపక్క 2005లో అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రామ్ జీ పథకం తెచ్చారని అన్నారు. పాత చట్టంలో కార్మికులకు అన్ని రకాల హక్కులు, పని కోసం అడగగానే పని ఇవ్వడం, జాబు కార్డుకు దరఖాస్తు చేసుకుంటే ఇచ్చేవారని అన్నారు. కానీ నేటి మోడీ తీసుకొచ్చిన జిరాంజీ పథకంలో కార్మికులకు ఉపయోగపడే ఏ ఒక్క హక్కు లేదని భూస్వాముల, పెట్టుబడిదారుల, పాలకుల దయాదాక్షనాల మీద కార్మికులు ఆధారపడి జీవించే విధంగా చట్టాన్ని రూపొందించారని విమర్శించారు. ఇప్పటికే చేసిన పనికి వేతనాలు సకాలంలో అందకపోవడం, నెలల తరబడి బకాయిలు పేరకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోపక్క కఠినమైన వాతావరణం పరిస్థితులలో ప్రధానంగా ఎండలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం కూడా దక్కడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో తాగునీరు, నీడ కోసం టెంటు, ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్టు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 ఇవ్వాలని అన్నారు. పని ప్రదేశంలో కార్మికులు గాయపడితే వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఏపీఓలకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు కటికల రామచంద్రం పాల్గొని మాట్లాడగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గంధమల్ల రాజయ్య, కార్యదర్శి కట్ట రవికుమార్, ఉపాధ్యక్షులు ఇంజ మైసయ్య, భీమన బాలయ్య, సహాయ కార్యదర్శులు కొమ్ము ఎల్లమ్మ, పులి పెద్ద రేణుక, మండల నాయకులు గొల్లూరి ప్రభాకర్, పులి చిన్న రేణుక, దొరగొల్ల కరుణాకర్, అనుప సత్యలక్ష్మి, ఉపాధి హామీ కార్మికులు ఉప్పరి గోపాల్, అనసూయ, పద్మ, చంద్రమ్మ, మల్లమ్మ, బాలయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి అక్షర ఉచిత వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

**సూర్యాపేట (జనంసాక్షి):** అక్షర ఫౌండేషన్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో సుధాకర్ పివిసి పైప్స్ ప్రోడక్ట్, ఎస్ కెఆర్ కన్ స్ట్రక్షన్ సూర్యాపేట వారి సౌజన్యంతో ఉచిత వేసవి శిక్షణ తరగతులను జిల్లా కేంద్రంలోని ఏవియం హైస్కూల్ లో నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాల బారిన పడకుండా, మానసిక శారీరక ఎదుగుదల స్కిల్ పై అవగాహన కోసం ఈ వేసవి శిక్షణను 2010 సంవత్సరం నుండి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో స్పోకెన్ ఇంగ్లీష్, మాథ్స్ ఒరియేంటేషన్, డ్రాయింగ్, డ్యాన్స్, యోగ, ధ్యానము, శ్లోకాలు, పద్యాలు, కోలాటం, వ్యక్తిత్వ వికాస తరగతులను ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 10.30 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. వాలీబాల్,టెన్ని కాయిట్,ఫుట్ బాల్, క్రికెట్ క్రీడా శిక్షణను సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయులచే నిర్వహిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలకు మర్రు ప్రియాంక సెల్ నెంబర్ 7036259922ను సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అక్షర ఫౌండేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, బత్తుల దామోదర్ రెడ్డి, సొల్లేటి ఉపేంద్ర చారి, షేక్ నజీర్ భాషా,గౌరీశెట్టి అప్పారావు,బత్తుల ఉపేందర్, కాసర్ల సైదులు,వీర్లపాటి వెంకన్న, వీరా సింగ్, ఎలగందుల సుభాష్ చంద్రబోస్, తుంగతుర్తి జనార్దన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

### ఐక్య పోరాటాలే శరణ్యం!

### మోటకొండూరులో లక్ష్మీనరసింహ పెయింటర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మోటకొండూరు, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలు కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్నాయని, వాటి రద్దు కోసం కార్మికులంతా ఏకమై ఉద్యమించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మోటకొండూరు మండల కేంద్రంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన శ్రీ లక్ష్మీనరసింహ పెయింటర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

**మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి**

ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం ఏఐటీయూసీ అధ్యక్షులు కొల్లూరు మల్లేష్ మాట్లాడుతూ.. పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై ఉందన్నారు. రేపు (మే 1న) జరగబోయే మేడే ఉత్సవాలను మండలంలోని అన్ని ప్రజా సంఘాలు, పార్టీ శ్రేణులు కలిసి గ్రామగ్రామాన ఊరేగింపులతో బ్రహ్మాండంగా నిర్వహించాలని కోరారు.

**నూతన కమిటీ ఎన్నిక**

అనంతరం పెయింటర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా గిరబోయిన సుదర్శన్,ప్రధాన కార్యదర్శి బచ్చల కూర స్వామి,ఉపాధ్యక్షులు వడ్డేబోయిన కృష్ణ సహాయ కార్యదర్శి రేగు పండు,కోశాధికారి: కొల్లూరు సంజీవ,కమిటీ సభ్యులు పానుగంటి నరేందర్, జోసెఫ్. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, గిరబోయిన శ్రీశైలం, ఎండి. జాంగీర్, పల్లె గణేష్, పానుగంటి మల్లేష్, జంగాపల్లి నరేష్, కొల్లూరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్లలో పేరుకుపోయిన వడ్లు

### రైతుల కష్టాలపై బీజేపీ ఆగ్రహం!

### అధికారుల నిర్లక్ష్యం వీడాలి - మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి డిమాండ్



**మోటకొండూరు, ఏప్రిల్ 30(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లపై చేస్తున్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని, తెలంగాణ రైతాంగాన్ని ప్రభుత్వం తప్పుడు మాటలతో మోసం చేస్తోందని బీజేపీ మోటకొండూరు మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. వడ్లు సగానికి పైగా కొన్నామని ప్రభుత్వం ప్రగల్బాలు పలుకుతున్నా, వాస్తవానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం గుట్టలు అలాగే ఉన్నాయని మండిపడ్డారు. మోటకొండూరు మండలంలోని అన్ని ఐకెపి సెంటర్లలో కేవలం ఒకటి రెండు లారీలు మాత్రమే లోడింగ్ అయ్యాయని, రవాణా సౌకర్యం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి సెంటర్లలో పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలను అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, అధికారులను అప్రమత్తం చేసి, లారీల సంఖ్యను పెంచి తక్షణమే ధాన్యం తరలించేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, పీసరి తిరుమలరెడ్డి, చిర్రా రవీందర్, అనంతర పాండురంగారెడ్డి, పాశం కృష్ణారెడ్డి, గాజుల బాలరాజ్, మల్గా అశోక్, సీస సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ సీతారామరావు అందించిన సేవలు మరువలేనివి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఒక అధికారిగా మాత్రమే కాకుండా, ఒక మంచి మనిషిగా, పరిపాలనలో చురుకైన పాత్ర పోషిస్తూ అదనపు కలెక్టర్ గా సీతారామరావు అందించిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కొనియాడారు.గురువారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామరావు పదవి విరమణ సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ నిబద్ధతతో కష్టకాలంలో కూడా సంయమనంతో సమస్యలను పరిష్కరించి, ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయడంలో చూపిన చొరవ అద్భుతమన్నారు. సహోద్యోగులకు, కింది స్థాయి సిబ్బందికి ఎప్పుడూ ఒక దిక్సూచిలా నిలిచారని,ఆయన పని తీరు అందరికీ స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. సామాన్య ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా సానుభూతి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించే ఆయన శైలి జిల్లా



పరిపాలనలో ప్రత్యేక ముద్ర వేసిందని అన్నారు. పదవి విరమణ అనేది కేవలం ఒక బాధ్యత నుండి విరామం మాత్రమే కానీ అనుభవానికి, జ్ఞానానికి అది కొత్త నాంది అని చెప్పారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో పూర్తి ఆరోగ్యంతో, మనశ్శాంతితో గడపాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని, ఇన్నాళ్లు విధి నిర్వహణలో కుటుంబానికి కేటాయించలేకపోయిన సమయాన్ని, ఇప్పుడు వారితో ఆనందంగా గడపాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్డీవోలు వేణుమాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో పౌర హక్కుల పరిరక్షణ కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)** గుడిమల్కాపురం గ్రామంలో జరిగినటు వంటి పౌర హక్కుల పరిరక్షణ కార్యక్ర మంలో భాగంగా ఉపసర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమనీలో మాజీ వైస్ ఎంపీపీ పోలనెడి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంటరానితనం అనేది కుల వ్యవస్థ ప్రాతిపదికన కొన్ని సామాజిక వర్గాల పట్ల చూపే వివక్షా పూరితమైన అవమానానియ మైన పద్ధతి.దీనిని అస్పృశ్యత అని కూడా అంటారు. తోటి మానవుని తాకడం వల్ల లేదా వారితో కలిసి ఉండటం వల్ల అపవిత్రం అవుతా మనే మూఢవిశ్వాసం దీనికి ప్రధాన కారణం.భారత రాజ్యాంగంలోని 17వ అధికరణ(ంతీబితిఇశ్రీవ 17) ప్రకారం అంటరానితనం నిషేధించబడింది. దీనిని పాటించడం చట్టరీత్యా నేరం. అంటరానితనాన్ని అరికట్టడానికి భారత ప్రభుత్వం అస్పృశ్యత(నేరాల)



చట్టం -1955(ప్రస్తుతం దీనిని పౌర హక్కుల పరిరక్షణ చట్టంగా పిలుస్తారు) మరియు ాఱ/ూ (అత్యాచారాల నిరోధక) చట్టం -1989 వంటి కఠినమైన చట్టాలను అమలు చేస్తోంది.మహాత్మా గాంధీ, బి.ఆర్.అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి ఎందరో మహానుభావులు అంటరానితనం నిర్మూలనకు పోరాడారు. అంటరాని తనం అనేది మానవత్వా నికి మాయని మచ్చ.విద్యావంతులైన మనం కులమతాలకు అతీతంగా అంద రినీ సమానంగా గౌరవించి నప్పుడే నిజమైన సామాజిక మార్పు సాధ్యమ వుతుందని పోలనెడి శ్రీనివాసరావు చెప్పారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా విచ్చేసిన చింతలపాలెం మండల తహసీల్దార్ రామకృష్ణా రెడ్డి, గ్రామ కార్యదర్శి అనిత కుమారి,మాజీ సర్పంచ్ మల్లెల నాగిరెడ్డి,ఆశ వర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది ,గ్రామ ప్రజ లు,పెద్దలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

### మృతుల కుటుంబాలలో విషాదఛాయలు

**కనగల్లు, ఏప్రిల్ 30 (జనంసాక్షి)** రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వివిధ చోట్ల దుర్మరణం చెందిన సంఘటన మండల పరిధిలోని తేలకంటి గూడెం ఉషా గార్డెన్ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్సై కే రాజీవ్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఇస్లాం నగర్ గ్రామ శివారులో ఆపి ఉన్న ట్రాక్టర్ నుఇదే గ్రామానికి చెందిన మర్రి శివ తన ద్విచక్ర వాహనంపై అతివేగంతో వచ్చి టాక్టర్ ను ఢీ కొట్టడంతో అదుపుతప్పి కింద పడిపోయి బలంగా గాయాలు తగలడంత అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే రోడ్డు వెంట పెద్దవూర



మండలం కొత్తలూరు గ్రామానికి చెందిన గోలి శంకర్ (45) తన ద్విచక్ర వాహనంపై బయలుదేరుతున్న క్రమంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టగా బైకు నడుపుతున్న శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బైకు వెనక కూర్చున్న నాగయ్య తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

## పదో తరగతి ఫలితాల్లో మదర్ తెరిసా హైస్కూల్ సత్తా

### జిల్లా ఫస్ట్ ర్యాంక్‌తో శిజా మహేవిష్, రుహీన జరీన్

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 30 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి పరీక్ష ఫలితాల్లో మదర్



తెరిసా హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్‌ను సాధించారు. ఈ విషయాన్ని పాఠశాల కరస్పాండెంట్ చిన్నం సురేష్ తెలిపారు.ఈ ఏడాది ఫలితాల్లో విద్యార్థినులు శిజా మహేవిష్, రుహీన జరీన్ 600 మార్కులకి 583 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానాన్ని దక్కించుకోవడం విశేషం.పాఠశాలలో మొత్తం 116 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 9 మంది 550కు పైగా మార్కులు, 39 మంది 500కు పైగా మార్కులు సాధించడం సంస్థ విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోందని యాజమాన్యం పేర్కొంది.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**వేసవి సెలవుల్లో భాగంగా విద్యార్థులకు సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శ్రీవాసవి సేవా సమితి సహకారంతో జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న ఉచిత యోగ శిక్షణా తరగతు లకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తుంది.ఏప్రిల్ 26న ప్రారంభమైన ఉచిత యోగా శిక్షణ తరగతులు ఈ నెల 10తో ముగియ నున్నాయి. గురువారంతో 5వ రోజు శిక్షణ తరగతులకు సుమారు 100 మంది విద్యార్థులు హాజరై ఉచిత యోగ శిక్షణలో ఆరోగ్యపరమైన మెళుకువలు నేర్చుకుంటున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉచిత శిక్షణా తరగతు లకు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు యోగా గురువు చాడా పాపిరెడ్డితో పాటు సహాయ కులుగా ట్రైనర్స్ సుద ర్శన్ రెడ్డి,మమత, దివ్య,నాగరాజు, అజయ్ విద్యార్థు లకు వివిధ యోగాసనాలు నేర్పుతు న్నారు. శ్రీవాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి దేవర్శెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తాము విద్య, వైద్యం కొరకు ప్రాముఖ్యతనిస్తూ సేవలు అందిస్తున్నామని తెలిపారు.

## రికార్డులు తిరగ రాసిన రాజాపేట

- సరిలేరు మీకెవ్వరు..
- జిల్లా స్థాయిలో ర్యాంకులు
- చిన్నచూపు ఉన్న పాఠశాలలలో పెద్ద పెద్ద ఫలితాలు
- అద్దం పడుతూ, ప్రభుత్వ పథకాలకు అద్భుత ఫలితాలు
- ఎస్ఎస్సి రిజల్ట్ రికార్డులకు కేరాఫ్గా నిలిచిన రాజాపేట
- ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో బెస్ట్ టీం వర్క్

**రాజాపేట, ఏప్రిల్ 30(జనంసాక్షి):** రాజపేట మండలంలో ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలు అత్యద్భుతంగా రావడంతో రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. గత చరిత్ర రికార్డులు తిరగరాస్తు సరిలేరు మీకెవ్వరు అనే విధంగా ఈసారి ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో అత్యద్భుత ఫలితాలు వచ్చాయి. మొత్తం 12 ప్రభుత్వ రెండు ప్రైవేటు ఒక గురుకుల పాఠశాలలో 433 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షకు నూరు శాతం హాజరయ్యారు. 500 కంటే ఎక్కువ మార్కులు అత్యధికంగా పొందడంతో పాటు దాదాపు అందరూ మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అంతేకాకుండా నూరు శాతం ఉత్తీర్ణతతో మరో రికార్డు నెలకొల్పి యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు రాష్ట్రస్థాయిలో రాజపేట ప్రత్యేక స్థానాన్ని దక్కించుకుంది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చందా రమేష్ మనోజ్ కుమార్ తడక రాజు శోభారాణి ప్రభాకర్ విజయలక్ష్మి వసంత కోటిరెడ్డి శ్రీనివాసరెడ్డి బి. రమేష్ రవీంద్రారెడ్డి కిరణ్ లతోపాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ, వృత్తి పట్ల నిబద్ధతతో బోధన చేయడంతో పాటు విద్యార్థులలో మనోధైర్యాన్ని అందజేసి సఫలీకృతులయ్యారు. వేల రూపాయల డబ్బులు వెచ్చించి ప్రైవేటు పాఠశాలల్లో చదవడం కంటే పూర్తి శిక్షణతో మూడు విధాల వడపోసి ఉపాధ్యాయ వృత్తిలో నియమితులైన ఉపాధ్యాయులచే చక్కటి విద్యాబోధన, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యా బోధన మెటీరియల్స్, ఆహ్లాద వాతావరణం తో భవనాలు లాంటి పలు సదుపాయాలకు ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు అద్దం పడుతున్నాయి. లక్ష్యసాధన రాజపేటలో కనిపిస్తుండడంతో ప్రభుత్వ పథకాలకు అద్భుత ఫలితాలు దక్కాయి. దీంతో జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ ఎంఈఓ చందా రమేష్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలో మొదటి 10 ర్యాంకులలో అత్యధికంగా ముగ్గురు విద్యార్థులు రాజపేట మండలం నుండి



ఎన్నికైనట్లు వివరించారు. రఘునాథపురం సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ స్కూల్ విద్యార్థి కీసరి ప్రజ్వల్ 569, చల్లూరు ఉన్నత పాఠశాల కు చెందిన గుంటి స్రవంతి 567, రఘునాథపురం సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ స్కూల్ శెట్టి భాను శ్రీ 565 మార్కులు సంపాదించి జిల్లాలో ర్యాంకులు పొందినట్లు డీఈవో చెప్పారు. గత 15 సంవత్సరాల నుండి జిల్లా స్థాయి ర్యాంకులు దక్కించుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న రఘునాథపురం తన స్థానాన్ని పదిలం చేసుకుంటూ మరొక అడుగు ముందుకు వేసినట్లు ఆయన చెప్పారు. తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఎంపీడీవో నాగవేణి, అన్ని పార్టీల నాయకులు సర్పంచులు ఉత్తమ ఫలితాల పట్ల సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఏది ఏమైనా ఎస్ఎస్సి అద్భుత ఫలితాలకు కేరాఫ్ రాజాపేటగా నిలిచిపోవడం విశేషం.

## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయుని వినూత్న ప్రచారం

**నూతనకల్ ఏప్రిల్ 30(జనంసాక్షి)** మండల పరిధిలోని ఎంపీపీఎస్ నూతనకల్, ఎర్ర పహాడ్ ప్రభుత్వ బడుల బలోపేతంకై సామాజిక వేత్త ప్రభుత్వ ఉపాధ్యాయుడు సామ సవేందర్ రెడ్డి వినూత పద్ధతిలో ప్రచారం చేస్తున్నారు ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచడమే తమ లక్ష్యంగా బడిబాట ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు గ్రామస్తుల నుండి భారీ స్పందన లభిస్తుంది.



# అన్నదాత ధాన్యంపై మిల్లర్ల దోపిడీ..

## క్వింటాలుకు 4 నుండి 7 కిలోల కోత..?

- బస్తాకు 3 రూపాయలు అడుగుతున్న లారీ యాజమాన్యం,హమాలీల అదనపు వసూళ్ల దందా
- ఘనపురం యందు ఉన్న చెన్నకేశవ రైస్ మిల్లును ముట్టడించిన రైతన్నలు
- రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు : బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్లురి వల్లపు రెడ్డి



**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 30 (జనంసాక్షి ):** గణపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో అన్నదాతల ధాన్యంపై జరుగుతున్న అక్రమ కోతలు,హమాలీల అదనపు వసూళ్ల దందాపై బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్లురి వల్లపు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం ఆయన గణపురం యందు ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి,క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మరియు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవకతవకలపై అధికారులను నిలదీశారు.

**రైతులను నిండా ముంచుతున్న మిల్లర్లు..!**

ధాన్యం కొనుగోలు కేంద్రం యందు ప్రతి 40 కేజీల బస్తాకు నిర్వాహకులు 2 కేజీలు,ధాన్యం తాలు పేరుతో రైస్ మిల్లు యజమానులు క్వింటాలుకు నాలుగు నుండి ఏడు కిలోలు కోత విధిస్తుండటంపై బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వల్లపు రెడ్డి మండిపడ్డారు.అంతే కాకుండా ప్రతి బస్తాకు లారీ యజమానులు రెండు రూపాయలు వసూలు చేయడం,హమాలీలు సైతం ధాన్యం కుప్పకు అదనపు డబ్బులు అడగడం దారుణమని ఆయన ధ్వజమెత్తారు.అనంతరం రైతులతో పాటు రైస్ మిల్లు వద్దకు వెళ్లి మిల్లు యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ" నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం కోతలు ఎలా విధిస్తారు? అని మధ్యవర్తుల మాటలు విని రైతుల పొట్ట కొడతారా?" అని నిలదీశారు.రైతు పక్షాన నిలబడి బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా,అక్కడే ఉన్న రైతులు ఒక్కసారిగా ఆగ్రహించి రైస్ మిల్లు ప్రధాన గేటును మూసివేసి వేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వల్లపు రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి వస్తే,ప్రతి స్థాయిలోనూ రైతును దోచుకోవడం అమానుషమన్నారు. "ప్రభుత్వ నిబంధనల ప్రకారం తూకం వేయాలి. లారీ మామూళ్లు,హమాలీల అదనపు వసూళ్లు వెంటనే ఆపాలి.రైతుకు జరిగే ప్రతి పైసా నష్టానికి అధికారులే బాధ్యత వహించాలి"అని డిమాండ్ చేశారు.అధికారులు స్పందించి అక్రమ కోతలను అరికట్టకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి మహేందర్, తోటకూరి పరమేష్,రమావత్ శ్రీను,భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే

### కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రోడ్డు పాలు చేస్తోంది

**తుర్కపల్లి, ఏప్రిల్ 30 (జనంసాక్షి)** రైతును రాజు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులను రోడ్డుపాలు చేస్తోందని, రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి కచ్చితంగా తలుగుతుందని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ప్రధాన రహదారిపై బైఠాయించి రైతులతో కలిసి రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అడుగడుగునా వంచిస్తోందని, కొనుగోలు కేంద్రాల్లో పది రోజులుగా రైతులు పడి గాపులు కాస్తున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు .కనీసం ఐకెపి కేంద్రాల్లో నేటికి గన్ని బ్యాగులు, కాంటాలు అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ అసమర్ధకు నిదర్శనం అన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపామని రేపటిలోగా కొనుగోలు ప్రారంభించక పోతే వేలాదిమంది రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. రైతు సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్, సర్పంచులు మోతీరాం నాయక్, సీతరాజు, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప శ్రీశైలం నాయకులు, భూక్య రవీందర్ నాయక్, రాజేష్ నాయక్, మేకల బాలకృష్ణ, సదుల్లా, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్



**రామన్నపేట, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** మండలంలోని బోగారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ కుమారుడు సద్గురు యాదవ్ పది ఫలితాలలో 532 మార్కులు సాధించారు. గ్రామానికి గర్వకారణంగా నిలిచారని గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి నివాసానికి నేరుగా వెళ్లిన సర్పంచ్, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి శాలువా కప్పి, మిఠాయిలు తినిపించి ఘనంగా సన్మానం చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి, పట్టుదలతో చదివి ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. విద్యార్థి తల్లిదండ్రుల కష్టానికి తగిన ప్రతిఫలం లభించిందని, భవిష్యత్తులో ఈ విద్యార్థి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామంలోని ఇతర విద్యార్థులు కూడా వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ స్వయంగా తమ ఇంటికి వచ్చి ప్రోత్సహించడం పట్ల విద్యార్థి మరియు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగారం ఉపసర్పంచ్ బైకానీ ఉమా మహేష్ యాదవ్, వార్డు మెంబర్లు గోగు ప్రమీల రమేష్ యాదవ్, నేరటి మానస సురేష్ యాదవ్, మాజీ వార్డు మెంబర్ కూనూరు రాజు, వనం సిద్దేశ్వరి, కూనూరు మహేష్ గౌడ్, గోగు మధు యాదవ్, గోగు సత్యనారాయణ యాదవ్, బడుగు శివ నేత, కొక్కుల శంకర్, మేడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

### మండల ప్రజలు వినియోగించుకోవాలి

### ఎంపీడీవో సునీత



**నూతనకల్ ఏప్రిల్ 30 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని నూతనకల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సూర్యాపేట దంతాలపల్లి మెయిన్ రోడ్డు మీద గురువారం ఎంపీడీవో సునీత చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యధిక ఉష్ణోగ్రతలు ఉండడం వలన ప్రజలు ఎండలో తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఉదయం మరియు సాయంత్రం సమయాలలో తమ పనులు చేసుకోవాలని మధ్యాహ్న సమయంలో అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని ఆమె అన్నారు మండల వ్యాప్తంగా ప్రజలు ఈ చలివేంద్రాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున పంచాయతీ కార్యదర్శిని అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వర మల్లికార్జున్, ఉప సర్పంచ్ సరిత సుధీర్ రెడ్డి, వార్డు మెంబర్లు, అధికారి కార్యదర్శి శర్మ గ్రామ పెద్దలు కాప రవి తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన నియోనేటల్ ఓవేరియస్ సిస్టుకు విజయవంతమైన చికిత్స

### మలక్ పేట యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల కృషి

**సూర్యాపేట(జనంసాక్షి):** ఇటీవల 35 వారాల 3 రోజుల గర్భకాలంలో జన్మించిన 2.97 కిలోల బరువున్న ఒక ప్రీ టర్మ్ ఆడ శిశువుకు మలక్ పేట యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు మలకపేట యశోద ఆసుపత్రి వైద్యులు, కన్సల్టెంట్ పీడియాట్రిక్ అండ్ నియోనెటల్ సర్జన్ డాక్టర్ విక్రమ్ దంతూరి, కన్సల్టెంట్ నియోనేటాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్ బాబు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాకు చెందిన మహిళకు గర్భాధారణ సమయంలో ఎడమ ఓవరిలో సుమారు 6 సెంటీమీటర్ల పరిమాణంలో సిస్టు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు.శిశువు జననం తర్వాత పరీక్షల్లో ఇది నిర్ధారించబడిందని అన్నారు. శిశువుకు యూవో లెమిక్ హైపోనాట్రిమియా కూడా ఉండగా దానిని తగిన వైద్య చికిత్సతో సరి చేశామన్నారు.అనంతరం శిశువుకు లాపరొటమితో పాటు ఒవేరియన్ సిస్టుకు మార్సుపియలైజేషన్ శస్త్రచికిత్స నిర్వహించామని పేర్కొన్నారు.ఈ కేసులో ముందస్తు నిర్ధారణ, సమర్ధవంతమైన శస్త్ర చికిత్స మంచి ఫలితానికి దారితీసిందని తెలిపారు. నిరంతర పర్యవేక్షణ ఎన్ఐసీయు సపోర్టుతో శిశువు బాగా కోలుకుందని అన్నారు. డైరెక్టర్ గోరుగంటి పవన్,యూనిట్ హెడ్ కె.శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికతతో నియోనేటల్, పీడియాట్రిక్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్లిష్ట కేసులకు ఉత్తమ వైద్యం అందించడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. క్లిష్టమైన నియోనేటల్ కేసులను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించే సామర్థ్యం తమ ఆసుపత్రికి ఉందని అన్నారు.ఆధునిక ఎన్ఐసియు సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం ఈ విజయానికి కారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏ.వాసుకిరణ్ రెడ్డి, వినయ్ కుమార్, రత్నాకర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా గంగమ్మ అమ్మవారి 10 వ వార్షికోత్సవ జాతర మహోత్సవ కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)**



సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో వేంచేసివున్న గంగమ్మ అమ్మవారి 10వ వార్షికోత్సవ జాతర కార్యక్రమంలో భాగంగా గురువారం స్వస్తిశ్రీ చంద్రమా నేనా శ్రీ పరాబవ నామ సంవత్సరం వైశాఖ మహా చతుర్దశి, పౌర్ణమి సందర్భంగా గంగమ్మకి జలాభిషేకం మరియు మాస్టర్ గోపి కృష్ణ ఆధ్వర్యంలో హరే శ్రీనివాస కోలాటం బృందంచే కోలాటం నిర్వహించారు,మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు,సాయంత్రం 6:30 నిమిషాలకు గంగమ్మ అమ్మవారి ఉత్సవిగ్రహం మరియు గ్రామంలో మహిళలచే గంపల ఊరేగింపు,రాజుల వీరబాబు యాదవ్ ఆధ్వర్యంలో యాదవ రాజుల జానపద సంప్రదాయ కళానృత్య ప్రదర్శన మరియు గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ,పై కార్యక్రమాలు గంగమ్మ అమ్మవారి దేవాలయ కమిటీ మరియు దాతలు, దొండపాడు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో నిర్వహించారు.



# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

## ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం




**దేవరకొండ, ఏప్రిల్ 30(జనం సాక్షి)**

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని, పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. గత 31 సంవత్సరాలుగా మచ్చలేకుండా పనిచేసి, అందరి మన్ననలు పొంది గురువారం దేవరకొండ మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గాను, రెండు పర్యాయాలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పొంది, ఎన్నికల సమయంలో కీలకమైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఉద్యోగ సమయంలో తోటి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలిగే వారని, క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు.తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసి గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం అదృష్టమని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ చైర్మన్లు ఆలంపల్లి నరసింహ, వడ్త్య దేవేందర్ నాయక్, తాహాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మాజీ పిఎస్ఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మైనారిటీ సీనియర్ నాయకులు నజీర్ ఆహేమద్,మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, కొ ఆప్షన్ మెంబెర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయించండి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందించిన సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 30 (జనంసాక్షి):**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొల్ముంతల పహాడ్ శివారులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మేజర్ గ్రామ పంచాయతీ కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి సహకరించాలని వినతి పత్రం అందించిన సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి. కొండమల్లేపల్లి గ్రామపంచాయతీలో మౌలిక వసతులైన త్రాగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం, సెంటర్ లైటింగ్, విద్యుత్ నిర్వాణ, పారిశుధ్యం కోసం నిధులు కేటాయించాలని కోరారు. గ్రామ పంచాయతీలో నిధుల కొరత వల్ల చెత్త తొలగింపు, డ్రైనేజీ క్లీనింగ్ కుంటుపడ్డాయని పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సరైన నిధులు లేకపోవడంతో గ్రామంలో కనీస సౌకర్యాల నిర్వహణ కష్టతరంగా మారిందని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి నిధులపై ఉన్న ఫ్రీజింగ్ నిధుల నిలుపుదలను వెంటనే ఎత్తివేయాలని కోరుతూ గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి ఆదుకోవాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు.

### ఎస్ఎస్సిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

### ఎంఈఓ రాములు నాయక్




**నూతనకల్ ఏప్రిల్ 30 (జనంసాక్షి)**

మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు మెరుగైన ఉత్తమ ఫలితాలు సాధించారు అని ఎంఈఓ రాములు నాయక్ తెలిపారు ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నూతనకల్ తాళ్ల సింగారం పెదనేమిల మిర్యాల ఎర్రపహాడ్ లింగంపల్లి పాఠశాలల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించగా 296 మంది విద్యార్థులకు గాను 287 మంది విద్యార్థులు మండలంలో 96.95% ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ తెలిపారు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించిన తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు పీఎం శ్రీ ఉన్నత పాఠశాల నూతనకల్ విద్యార్థులు మండల టాపర్ గా ఎస్ వర్షిత 566/600,బి సౌమ్య 558/600 వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు నాయక్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను ఘనంగా సన్మానించారు బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాయి నాథుని దర్శించుకున్న మంత్రి



**చింతపల్లి, ఏప్రిల్ 30(జనంసాక్షి)**

చింతపల్లి మండల కేంద్రంలోని సాయి నాథునిసేవలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గురువారం సాయిబాబా ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేసి సాయి చిత్రపటాన్ని అందజేశారు... ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని సాయిబాబాను వేడుకున్నట్లు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణ రెడ్డి, ఎమ్మార్వో విజయలక్ష్మి, ధొంతం సంజీవ రెడ్డి, ఆర్ఐ సునిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,ముచ్చర్ల యాదగిరి ,నల్ల రఘుమారెడ్డి, పవన్ కుమార్, ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

**చింతపల్లి, ఏప్రిల్ 30 (జనంసాక్షి):**



చింతపల్లి మండలం దేవుళ్ళ తండా గ్రామం వద్ద హైదరాబాద్ నుండి వస్తున తి 20 కారులో ప్రయాణిస్తున్న పొనుగుబాటి కోదండ రామాంజనేయ శర్మ మరియు అతని భార్య పొనుగుబాటి శ్రీ బాలాగౌరీ కూతురు అనంత విభావాని కుమారుడు ఇషాన్ గుహ లను హైదరాబాద్ వైపు వెళ్తున్న నెంబర్ గల లారీ ఢీకొట్టగా కారులో ప్రయాణిస్తున్న కుటుంబంలోని ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా తొమ్మిది సంవత్సరాల పాప పొనుగుబాటి విభావాని అక్కడికక్కడే మృతి చెందినది గాయాలు అయిన వారు మలక్ పేట లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రామాంజనేయ శర్మ యొక్క తండ్రి అయిన హనుమంతు వరప్రసాద్ రావు గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు..

## శ్రీ వైష్ణవి ట్యుటోరియల్ విద్యార్థులను సన్మానించిన కల్పన నాగరాజు

**తుర్కపల్లి, ఏప్రిల్ 30 (జనంసాక్షి)**

పదవ తరగతి ఫలితాల్లో శ్రీ వైష్ణవి ట్యుటోరియల్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ట్యుటోరియల్ నిర్వాహకులు కోరెళ్ళ కల్పన నాగరాజు విద్యార్థులను అభినందించి సత్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ వ్యక్తిగత జీవితాల్లో వివిధ స్థాయిల్లో బాగా స్థిరపడాలని ఆకాంక్షించారు .మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాజియా ఖాతున్ (555), ఎ.సాత్విక (546), అస్రా ఫరీన్ (510) లను సన్మానించారు.

